విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

పత్రికా ప్రకటన తేదీ : 15.10.2017.

# ఫ్లైఓవర్ నిర్మాణ పనులు మరియు ట్రాఫిక్ మళ్ళింపులను పరిశీలించిన పోలీస్ కమీషనర్

రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరంలో ప్రతిష్టాత్మంగా చేపట్టిన కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నేపథ్యంలో ట్రాఫిక్‌పై పలు ఆంక్షలు విధించి ట్రాఫిక్ మళ్ళింపులు చర్యలు నగర పోలీస్ శాఖ తీసుకున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రజల వద్ద నుండి వచ్చిన అభ్యంతరాలను గౌ।। ముఖ్యమంత్రి గారికి నగర పోలీస్ శాఖ వివరించడం జరిగింది.

ఈ నేపథ్యంలో గౌ।। ముఖ్యమంత్రి గారి ఆదేశాలకు అనుగుణంగా ది. 15. 10. 2017 కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ పనులను నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు కుమ్మరిపాలెం సెంటర్ నుండి వాటర్ గ్రిడ్ వరకు కాలినడకన సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్లైఓవర్‌ను నిర్మిస్తున్న సోమా కంపెనీ ప్రతినిధులతో మరియు ఆర్&బి శాఖ అధికారులతో చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్‌గారు మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యతో ప్రజలు చాలా అసౌకర్యానికి గురౌతున్నప్పటికి ఫ్లైఓవర్ నిర్మాణం దృష్ట్యా ప్రజలు ఓపికగా ఉండాలని, అన్ని వర్గాల ప్రజలు ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలోనే ఇది చాలా పెద్ద ప్రాజెక్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేపట్టిన సోమా కంపెనీ వారితో మాట్లాడగా వారు దీనిని వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు నిర్మాణ పనులు వేగవంతం చేయడం జరిగిందని తెలియజేశారు. గౌ।। రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా దీనిపై ప్రత్యేక శ్రద్ధ మరియు దృష్టి పెట్టారని, సాధ్యమైనంత త్వరగా ప్రజలకు, వాహన చోదకులకు అసౌకర్యం కలగకుండా చూడటానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలియజేశారు.

అలాగే ప్రజలకు మరియు వాహన చోధకులకు ఇబ్బందులు పడకుండా ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేసే ప్రదేశాలు తప్ప, వీలైనంత వరకు రోడ్డును ప్రజల అవసరార్ధం ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవలని తెలియజేయగా ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని సోమా కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపియస్ గారు, డిసిపి లా&ఆర్డర్-2 శ్రీ టి.కాంతి రాణా ఐ.పి.ఎస్ గారు, విజయవాడ యమ్.ఎల్.సి శ్రీ బుద్దా వెంకన్న గారు, ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ నాగరాజు గారు, సోమా కంపెని జి.ఎమ్ శ్రీ చౌదరి గారు, ఆర్ అండ్ బి ఇంజనీర్ శ్రీ జాన్‌మోషే గారు స్థానిక ప్రజలు తధితరులు పాల్గొన్నారు.

-- xx --